నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

గురజాల : పులిపాడులోని అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దీనికోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. తిరునాళ్ల సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 23న బలిహరణం, స్వామి కల్యాణ మహోత్సవం, 24న హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 23న మధ్యాహ్న సమయంలో స్వామి కల్యాణం జరగనుంది. దీంతో ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

కన్నెగంటికి నివాళి

గురజాల : స్వాతంత్ర్య సమరయోధుడు పుల్లరి వీరుడు కన్నెగంటి హనుమంతు అని నేషనల్ నవక్రాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో కన్నెగంటి హనుమంతు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఎదురించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి హనుమంతు అని కొనియాడారు. కార్యక్రమంలో బడిదెల శ్రీనివాసరావు, కోలా శ్రీను, కనకం సుధాకర్ నాయుడు, కనకం రామ మనోహర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

మాచర్ల రూరల్: రామకృష్ణ మిషన్ 125వ వార్షికోత్సవాల సందర్భంగా విజయవాడ రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో మాచర్ల రామకృష్ణ సేవా సమితి సౌజన్యంతో నిర్వహించిన జాగృతి సాంస్కృతిక పోటీలలో విజేతలకు బుధవారం గన్నవరంలోని ఎంపీయూపీ పాఠశాలలో బహుమతులు అందజేసినట్లు సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు టి.మురళి, షేక్ చిన లాలూసాహెబ్, పాపిరెడ్డి, మారుతి, శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు వితరణ

విజయపురిసౌత్: స్థానిక దేశవరం క్యాంపు తండాలో అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ తన తల్లిదండ్రులు ఖైరున్నీసా బేగం, దాదా అహ్మద్ జ్ఞాపకార్థం 20 భోజనం ప్లేట్లు, మంచినీటి స్టీల్ బిందెను గ్రామ వలంటీర్ బీర్నీడి భరత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కనకరత్నం, ఆయా పార్వతి పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోండి

దాచేపల్లి : నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్మీడియెట్ చదవాలనే ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.జె.చంద్రశేఖర్, కో–ఆర్డినేటర్ బి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్‌కు ప్రభుత్వం అనుమతిచ్చిందని, ఈనెల 28లోపు రూ.2,100 ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు 9000290983 నంబర్‌ను సంప్రదించాలని చెప్పారు.

జన సంక్షేమమే జగనన్న లక్ష్యం

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- జమ్మలమడక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

మాచర్ల రూరల్: జన సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం రాత్రి మండలంలోని జమ్మలమడక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో అందిన సంక్షేమ లబ్ధి గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని చెప్పారు. గ్రామాల్లోనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా పీఆర్కేకు గ్రామస్తులు హారతులు పట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పెదమల్లు స్వామి, వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, సర్పంచ్ ముక్కా చౌడయ్య, వడితె అంజమ్మ, సొసైటీ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ పరిమళ ఏసోబు, యార్డు డైరెక్టర్ లక్ష్మయ్య, నాయకులు తిప్పారెడ్డి గోపాల్‌రెడ్డి, గొబ్బూరి ఆదెయ్య, ముక్కా గురవయ్య, మాజీ ఎంపీపీ పేర్ల మల్లయ్య, కూరబోయిన పెద అప్పయ్య, డ్రైవర్ అంజి, పచ్చిపాల కొండ, కె బసవ నాగేశ్వరరావు, జల్లెల కోటేశ్వరరావు, కూరబోయిన స్థార్ శ్రీను, వడితె బాబునాయక్, మున్నా రామకృష్ణ, దుర్గెంపూడి సీతారామిరెడ్డి, వీర్ల శ్రీనివాస్, గంగనబోయిన లక్ష్మయ్య, మల్లెల శ్రీనివాసరావు, మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, పోలా శ్రీనివాసరావు, తిప్పారెడ్డి పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడకలో లబ్ధిదారుతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే

జగనన్నకు అండగా ఉందాం

- ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం
- ప్రభుత్వ పథకాల ద్వారా శ్రీనగర్‌కు రూ.8 కోట్ల లబ్ధి
- గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి.

దాచేపల్లి : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని సంక్షేమ ప్రభుత్వానికి అందరం అండగా ఉందామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. శ్రీనగర్ గ్రామంలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టారు. తొలుత రూ.30 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, రూ.25 లక్షలతో నిర్మించనున్న పైపులైన్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రతి గడపా పొందిన సంక్షేమ లబ్ధిని గురించి వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా శ్రీనగర్ గ్రామస్తులకు రూ.8 కోట్ల మేర లబ్ధి కలిగిందని వివరించారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించే కార్యక్రమాన్ని శ్రీనగర్ నుంచే ప్రారంభిస్తామని చెప్పారు. ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూసం నాగిరెడ్డి, ఎంపీటీసీ ఆకూరి కాశిరెడ్డి, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, ఉప సర్పంచ్ కాటుపల్లి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మాశెట్టి పుల్లారావు, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి వంగా పద్మావతి, పంచాయతీ కార్యదర్శి పప్పుల విజయ్ కుమార్, నాయకులు వణుకూరి రామకృష్ణారెడ్డి, మాశెట్టి బుజ్జి, ఉయ్యూరు రాంబాబు, మందా బెంజిమెన్, వణుకూరి శంకర్‌రెడ్డి, మందా శంకర్, జరపల కోటేశ్వరరావు, పాముల శంకర్, నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ముక్కు రవి, గంగయ్య పాల్గొన్నారు.



శ్రీనగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



మహిళకు ఇళ్ల పట్టాను అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ఇళ్ల పట్టాల పంపిణీ

పిడుగురాళ్లరూరల్: 30 ఏళ్లలో చేయలేనిది 30 రోజుల్లో చేసి చూపించామని, అది ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే సాధ్యమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామ శివారులోని అంజనీపురంలో నివసిస్తున్న 75 మందికి బుధవారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లుగా అంజనీపురంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 300 కుటుంబాలు నివసిస్తున్నాయని, అందులో 75 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు లేవని గ్రామ నాయకులు తన దృష్టికి తీసుకురాగానే తహసీల్దార్‌తో మాట్లాడి 30 రోజుల్లోనే పట్టాలు మంజూరు చేశామని వివరించారు. ఈ ప్రాంతంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని, త్వరలో రూ.25 లక్షలతో డ్రెయినేజీ నిర్మిస్తామన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌నూ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బైరపోగు కుమారి ఏలయ్య, మాజీ సర్పంచ్ రాగిడి రాజారావు, ముత్యం ఉమా మహేశ్వర రెడ్డి, ఎంపీటీసీ హుస్సేన్, సొసైటీ ప్రెసిడెంట్ పందిటి రామిరెడ్డి,నాయకులు కత్తెరపు రంగారెడ్డి,గున్నంరెడ్డి రమణారెడ్డి, గాదె బక్కిరెడ్డి, సబ్బెళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కత్తెరపు అంజిరెడ్డి పాల్గొన్నారు.

వేగంగా బైపాస్ నిర్మాణం

పిడుగురాళ్ల: పట్టణంలో ట్రాఫిక్ సమస్య త్వరలోనే తీరనుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఏప్రిల్ 14న బైపాస్ రోడ్డును ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.. పిల్లుట్ల బైపాస్ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్అండ్‌బీ అధికారులకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ పల్లా శ్రీనివాసరావు, ఆర్అండ్‌బీ జేఈ యూసఫ్, నామ్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, ఎండీ గఫార్, మాచవరం మాజీ సొసైటీ అధ్యక్షులు ఒట్టె రామిరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, షేక్ జానిబాషా, షేక్ దస్తగిరి, నాయక్ పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల సాగుదారులకు పట్టాలు

ఆర్డీఓ అద్దయ్య

వెల్దుర్తి: అసైన్డ్ భూముల సాగుదారులకు డీకే పట్టాలు మంజూరు చేస్తామని గురజాల ఆర్డీఓ అద్దయ్య చెప్పారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, దీనిపై పరిశీలనకు వచ్చామని వివరించారు. అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న వారికి త్వరలోనే పట్టాలు మంజూరు చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో ఏళ్ళుగా అసైన్డ్ భూముల్లో పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని, ఆ నిర్ణయం మేరకు అన్ని అర్హతలు ఉన్న రైతులకు త్వరలోనే పట్టాలిచ్చేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. హనుమాపురం తండా, రామచంద్రాపురం తండా రైతులతో మాట్లాడామన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ జె.శ్రీనివాస్, డీటీ బ్రహ్మయ్య ఉన్నారు.

పవిత్ర హృదయంతో ప్రార్థించాలి

రెంటచింతల: తపస్సు కాల దీక్ష తీసుకున్న మాలధారులు పవిత్ర హృదయంతో యెహోవా దేవుని కుమారుడైన ఏసుక్రీస్తును ప్రార్థించాలని స్థానిక కానుకమాత చర్చి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి చెప్పారు. బుధవారం ఫాదర్ లూర్దుమర్రెడ్డి, సహాయ గురువులు పి.స్లీవారెడ్డి, రెవరెండ్ ఫాదర్ దుగ్గింపూడి ఏలియాస్‌రెడ్డితో కలిసి కానుకమాత చర్చిలో ఉదయం 5.30 గంటలకు దివ్యపూజా బలిని నిర్వహించి భక్తులకు తపస్సుకాల విశిష్టతను వివరించారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు అంతిమ గడియలలో శిలువపై పడిన కష్టాలను కథోలికులు స్మరించుకుంటూ 40 రోజులపాటు ఉపవాస దీక్షలను తీసుకుంటారని, ఈ సమయంలో నిండు హృదయంతో ఉపవాసం ఉండి ప్రార్థన చేయాలని, దానధర్మాలు చేయాలని పేర్కొన్నారు. దీక్ష తీసుకున్న వారు పోప్ ఫ్రాన్సిస్ చెప్పిన 10 సూచనలు పాటించి సన్మార్గంలో నడవాలని వివరించారు. మాలధారులు ఏప్రిల్ 6వ తేదీ వరకు 40 రోజులపాటు ఈ తపస్సుకాల ప్రార్థనలలో పాల్గొని సాయంత్రం ఏసుక్రీస్తు శిలువ ధ్యానం చేయాలన్నారు. దివ్యపూజాబలి అనంతరం ఫాదర్ లూర్దుమర్రెడ్డి తపస్సుకాలం సందర్భంగా దీక్ష తీసుకున్న 60 మంది భక్తుల నుదిటిన విబూదిని అద్ది, జపమాల, ప్రత్యేక కండువాను మెడలో వేసి ప్రార్థనలు చేశారు. సమష్టి దివ్యపూజా బలిలో మఠకన్యలు, చర్చి పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాతరను వైభవంగా నిర్వహిద్దాం

దుర్గి: ప్రసిద్ధిగాంచిన శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహిద్దామని తహసీల్దార్ ఎం.రమేష్ కుమార్ చెప్పారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సమీక్షలో వివిధ శాఖల అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వచ్చేనెల 12న జరిగే తిరునాళ్లకు అధికారులు సమష్టిగా పనిచేసి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈఓ శ్రీగిరి నరసింహబాబు మాట్లాడుతూ తిరునాళ్లను వైభవంగా నిర్వహించేందుకు తమ సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచనల మేరకు తొలిసారిగా తిరునాళ్ళ రోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిరివ్ఘ్నంగా మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మెడికల్ ఆఫీసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ వైద్యశిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశానికి గైర్హాజరైన పలువురు అధికారులపై తహసీల్దార్ ఎం.రమేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య, విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు క్రేజీబాయ్స్, ఎస్‌ఎస్ జట్లు

పిడుగురాళ్ల: పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్లార్క్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవారం సెమీఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. సెమీ ఫైనల్ మొదటి మ్యాచ్‌లో ఎస్‌ఎస్ సీసీ జట్టు 15 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేయగా, పూర్ణ సీసీ జట్టు 15 ఓవర్లు ముగిసే సమయానికి తొమ్మిది వికెట్లను కోల్పోయి 147 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. రెండో సెమీ ఫైనల్‌లో గణేష్ సీసీ జానపాడు జట్టు 13.2 ఓవర్లలో 82 పరుగులు చేసి ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పిడుగురాళ్ల క్రేజీ బాయ్స్ టీమ్ ఏడు వికెట్లను నష్టపోయి 10.4 ఓవర్లలో 84 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో క్రేజీబాయ్స్, ఎస్‌ఎస్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. కార్యక్రమంలో వనిత శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళి, నాయక్, రత్నం, రవి, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరుకు హామీ

కారెంపూడి: స్థానిక దాచేపల్లి రోడ్డులోని నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.15 లక్షల నిధులు కేటాయిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముదిరాజ్ సంఘ పెద్దలకు హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్‌లు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్ పీఆర్కేని బుధవారం కలిశారు. ఆలయ అభివృద్ధికి రూ.15 లక్షల నిధులు కేటాయిస్తానని, త్వరలో పనులు కూడా ప్రారంభిస్తానని ప్రభుత్వ విప్ పీఆర్కే వారికి చెప్పడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. పీఆర్కేని సన్మానించారు. వైస్ ఎంపీపీ గుండెబోయిన అమృతలక్ష్మి, జెడ్పీటీసీ షేక్ షఫీ, మాజీ వైస్ ఎంపీపీ షేక్ అక్బర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, ఆశం విజయభాస్కరరెడ్డి, గుండెబోయిన శివ, నారాయణ, నాగేటి చిన ఆంజనేయులు, వీరాంజనేయులు, దొంతా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భట్రుపాలెంలో ఉచిత వైద్యశిబిరం

దాచేపల్లి : భట్రుపాలెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏపీఎస్ఏసీఎస్ లింక్ వర్కర్ స్కీమ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పీహెచ్‌సీ డాక్టర్లు సుచరిత, అమూల్య పాల్గొన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, జ్వరాలు, జలుబు, దగ్గుతోపాటు సాధారణ రోగాలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్యం చేసి మందులు అందజేశారు. గర్భిణులకు ఉచితంగా రక్త పరీక్షలు చేశారు. శిబిరంలో సర్పంచ్ భూక్యా కొండానాయక్, ఎంపీటీసీ రెడ్యా నాయక్, సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లరి యోధుడు హనుమంతు స్ఫూర్తిప్రదాత

నివాళులర్పించిన ప్రభుత్వ విప్ పీఆర్కే, కాపు సంఘం నేతలు



దుర్గిలో కన్నెగంటి విగ్రహం వద్ద నివాళులర్పించి ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: పల్నాటి ప్రాంతానికి చెందిన పుల్లరి యోధుడు స్వర్గీయ కన్నెగంటి హనుమంతు చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఎదురు రోడ్డులో జరిగిన కన్నెగంటి హనుమంతు 101వ వర్ధంతి కార్యక్రమంలో పీఆర్కే పాల్గొన్నారు. కన్నెగంటి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కాపు సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, కాపు సంఘం జిల్లా నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఆర్కే మాట్లాడుతూ కన్నెగంటి సేవలను కొనియాడారు. కన్నెగంటికి నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల ఏడుకొండలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కాపు సంఘ నాయకులు అర్జున్‌రావు, నక్షత్రపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భావి తరాలకు స్ఫూర్తి

దుర్గి: కన్నెగంటి హనుమంతు భావితరాలకు స్ఫూర్తిప్రదాతని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం స్థానిక కన్నెగంటి సేవా సమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిన్నెల్లి పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల కన్నెగంటి హనుమంతు విగ్రహానికి పీఆర్కే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నెగంటి వీరోచిత పోరాట స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, మాజీ చైర్మన్ యర్రబోతుల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శెట్టి ఎలమంద, ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, నాయకులు కటకం చిన వెంకటయ్య, యకటీల నరసయ్య, పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయ్, యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, కౌన్సిలర్ రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కటకం గోపాల్, సర్పంచ్‌లు తోటకూర నాగేశ్వరరావు, గంగారపు వెంకటరెడ్డి, జంగా కొండలు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, జక్క రమేష్, మద్దికర ఆదిరెడ్డి, కటకం రామారావు, గూడ కోటేశ్వరరావు, ఆకుల లక్ష్మణ్, చలవాది సత్యనారాయణ, గుండాల వెంకటేశ్వర్లు, తోట మూర్తి, తోటకూర వెంకటేశ్వర్లు, జక్కా బాజీ, చెన్నుపాటి సీతారామయ్య, పలువురు నాయకులు, కాపు సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.